www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow :

జనినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జనినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్నిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

శుక్రవారం 07-08- 2026
సంపుటి : 2 సంచిక : 102

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాస్
Editor: JADAV ROHIDAS

పేజీలు : 06
వెల: రూ.2.00

Simultaneously published from
, Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com

జయశంకర్ సార్ కు సీఎం రేవంత్ నివాళులు



హైదరాబాద్06: తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక బలాన్ని అందించిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ రి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పడంలో, ఉద్యమానికి దిశానిర్దేశం చేయడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని పేర్కొన్నారు. తన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కులు, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం అంకితం చేసిన గొప్ప విద్యావేత్త, మేధావి, ఉద్యమకారుడు జయశంకర్ ని కొనియాడారు.జయశంకర్ సారు గారి ఆశయాలు, విలువలు, నిబద్ధత నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాసేవ లక్ష్యాల సాధనకు ఆయన చూపిన మార్గం ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు..

ఆగస్టు 15న రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ

సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

అన్నినియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం

డెబిట్ కార్డు సైజులో బార్కోడ్తో రానున్న కొత్త కార్డులు



హైదరాబాద్ 06: తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకుని ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనుంది. సంగారెడ్డి వేదికగా జరగనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పంపిణీని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం వివరాలను నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ను ముఖ్యమంత్రి ఇప్పటికే ఆమోదించారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖల సమన్వయంతో రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు) ఈ పంపిణీని పర్యవేక్షిస్తారు. లబ్ధిదారుల తుది జాబితాలను సిద్ధం చేసి, పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా రూపకల్పన చేసిన ఈ రేషన్ కార్డులు లామినేషన్తో డెబిట్ కార్డు తరహాలో సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న కార్డుల్లా కాకుండా, వీటిపై కుటుంబ సభ్యుల ఫొటోలు, పేర్లకు బదులుగా ఒక విశిష్ట సంఖ్య, బార్కోడ్ మాత్రమే ఉంటాయి. ఈ బార్కోడ్ను స్కాన్ చేయడం ద్వారా లబ్దిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను అన్లైన్లో పొందవచ్చు. నూతనంగా అర్హత పొందిన కుటుంబాలకు సంపూర్ణ ఆహార భద్రత కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.



2వ పేజీలో...

42 కాదు, 50 శాతం బీసీ రిజర్వేషన్లు అడుగుదాం

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ 06: సమాజంలో వనరులు అందరికీ సమానంగా అందాలనేదే మనందరి ఆలోచన కావాలి. సామాజిక న్యాయంపై అగ్రవర్ణ మిత్రులు కూడా ఒక్కసారి పునరాలోచించాలిని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.గురువారం జరిగిన సామాజిక తెలంగాణ న్యాయ సభలో అమె మాట్లాడారు. దేశం మొత్తంలో 50% బీసీలం. 42 కాదు, 50 శాతం రిజర్వేషన్లు అడుగుదాం. ఇక్కడి నుంచి ఢిల్లీ దాకా కొట్లాడుదాం. బీజేపీకి, కాంగ్రెస్ కి ఇవాళ ఇక్కడి నుంచి హెచ్చరిక ఇస్తా ఉన్నాం . వచ్చే బడ్జెట్ సెషన్ లోపల బీసీ బిల్లు పాస్ చేసి పంపండి. లేకపోతే తెలంగాణ టీఆర్ఎస్ సైన్యమంతా ఢిల్లీకి బయలుదేరుతదిని అన్నారు.తమిళనాడులో తన రాజకీయ చతురతను ప్రదర్శించి బీసీలకు ఉండే రిజర్వేషన్ని శాశ్వతంగా వారిని కాపాడటం కోసం నైన్త్ షెడ్యూల్లో పెట్టిచ్చిన విప్లవ వనిత జయలలిత... ఆమె అగ్రవర్ణ బ్రాహ్మణ స్త్రీ... ఆమెను ఆదర్శంగా తీసుకొని ఇవాళ అగ్రవర్ణ మహిళలందరూ కూడా కదలి రావాలే ఈ ఉద్యమంలో కలిసి రావాలే తెలంగాణలో సామాజిక న్యాయం సాధించి తీరాలని అన్నారు.
ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయంటే వెనుకబాటుతనం పోయినట్టేనా? 99% ఎస్టీలు ఇంకా అత్యంత వెనుకబాటులోనే



2వ పేజీలో...

ధర్మసాగర్ పల్లి గ్రామ నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

కోహెడ 06: కోహెడ మండలం ధర్మసాగర్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్, సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మాలోతు రవీందర్,ఇతర ముఖ్య నేతలు,అధికారులు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. గౌరవెల్లి ప్రాజెక్ట్ కి సంబంధించి 250 కోట్లు కాలువల భూసేకరణ కి విడుదల చేయడం జరిగిందిరైతులు కాలువల భూసేకరణ కి సహకరించాలిగౌరవెల్లి ప్రాజెక్ట్ పై న్యాయ పరమైన చిక్కులు తొలగిపోయాయి. గౌరవెల్లి కుడి ఎడమ కాలువలకు సంబంధించి డిస్ట్రిబ్యూట్ కెనాల్ కి సంబంధించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తుందిగౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే బాధ్యత నాది..ఈ ప్రాంత రైతాంగానికి ఈ ప్రాజెక్ట్ సాగు నీటికి ఎంతగానో ఉపయోగపడుతుంది.కోహెడ తంగలపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు వేగంగా జరుగుతున్నాయిబోర్ వెల్ రీఛార్జి పాయింట్స్ పెంచుకోవడం,ఆయిల్ ఫామ్ సాగు పెంచుకునే గ్రామాలకు 5 లక్షల చొప్పున ప్రోత్సాహం అందిస్త గ్రామ అభివృద్ధికి సహకరిస్తారు.



చేనేతలకు అండగా ప్రజా ప్రభుత్వం

'నేతన్న సేవలో' పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో నిధులు విడుదల చేయనున్న సీఎం

రూ.179 కోట్లతో 71,536 చేనేత కుటుంబాలకు లబ్ధి

నేతన్న కుటుంబాలతో ముఖాముఖి కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, ఆగస్టు06: నేతన్నల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే ఉచిత విద్యుత్, రాయితీలు, 50 ఏళ్లకే పింఛన్ అందిస్తూ దన్నుగా ఉంటోన్న ప్రభుత్వం... తాజాగా వారి సంక్షేమానికి మరో అడుగు ముందుకేసింది. నేతన్న సేవలో పథకం కింద ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది. 7వ తేదీన '12వ జాతీయ చేనేత దినోత్సవం'ను పురస్కరించుకుని 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈ పథకంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి నేతన్న కుటుంబానికి రూ.25 వేల సాయం దక్కనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్లను ప్రభుత్వం అందించనుంది. మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా చేనేతల సంక్షేమాన్ని, వృత్తి వారసత్వాన్ని పరిరక్షించే లక్ష్యంతో సర్కారు సాయం అందిస్తోంది.
చేనేత రంగం బలోపేతం దిశగా...తాజాగా ప్రవేశపెడుతోన్న నేతన్న సేవలో పథకమే కాకుండా ఇప్పటికే అనేక విధాలుగా ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్లూమ్కు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్లూమ్ యూనిట్లకు ప్రయోజనం

ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట 06: ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతుతెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. జయశంకర్ జీవితాంతం తెలంగాణ కోసం పోరాడిన మహనీయులు ఆయనకు సిద్దిపేటతో అవినావభవ సంబంధం ఉంది సిద్దిపేటలో అమరవీరుల స్తూపం ఆయన చేతుల మీదుగానే శంకుస్తాపన చేసుకున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధన కేసీఆర్ తోనే సాధ్యమని నమ్మి ఆయనతోనే వెన్నుదన్నుగా ఉన్నారు జయశంకర్ వ్యక్తి కాదు శక్తి రాష్ట్రం కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ చరిత్ర పుటలలో నిలిచిపోతుంది. ఇవాళ రాష్ట్రం సాధించామంటే అది జయశంకర్ సార్, కేసీఆర్

జయశంకర్ సార్ వర్ధంతి

నివాళులర్పించిన కేటీఆర్



వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు దేశవతి శ్రీనివాస్, సురభి వాణీదేవి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా, గంద్ర వెంకటరమణ, బానోత్ శంకర్ నాయక్, కోరుకంటి చందర్, మెతుకు ఆనంద్, బిగాల గణేష్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్06: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్లోని అయన విగ్రహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూల మాల



కోహెడ మార్కెట్ యార్డ్ లో మంత్రి పొన్నం పర్యటన

హుస్నాబాద్ 06: కోహెడ మార్కెట్ కమిటీ లో 1,61 కోట్ల రూపాయలతో ఓపెన్ షెడ్ , ఫ్లాట్ ఫారం , మీటింగ్ హాల్ నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసారు. తరువాత మార్కెట్ యార్డు ఆవరణలో వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్ ,వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతి రెడ్డి , సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు , ఇతర ముఖ్య నేతలు ,అధికారులు పాల్గొన్నారు.

చేనేతలకు అండగా ప్రజా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి...

కల్పిస్తోంది. దీనికి ఏటా రూ.150 కోట్లు ఖర్చు కానుంది. అంతేకాకుండా 50 ఏళ్లు నిండిన 85 వేల మంది చేనేతలకు రూ.4 వేల చొప్పున ఏడాదికి రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ద్వారా రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కుతో పాటు అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం కూడా ఏర్పాటు చేస్తోంది. విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వివరాలుచీరాల నియోజకవర్గంలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి వేటపాలెం మండలం కొత్తపేట గ్రామానికి 10.50 గంటలకు చేరుకుంటారు. 11.05 గంటలకు



ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 01.35 గంటలకు జాండ్రపేటలో చేనేతల వర్క్‌షాప్‌లో లబ్ధిదారులతో ముఖాముఖి అవుతారు. కొత్తపేటలో 04.10 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 04.45 గంటలకు సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా
నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

మొదటిపేజీ తరువాయి...

పోరాటం వల్లనే.. పదేళ్ళలో కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆత్మ గౌరవాన్ని అద్భుతంగా నిలబెట్టారు కానీ ఇప్పుడు తెలంగాణ సోయిలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నాడు. అందుకే ఇప్పుడు నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నదితెలంగాణ కోసం ఉద్యమం చేసి, పోరాడి కేసీఆర్ ప్రభుత్వం 383 టీఎంసీల గోదావరి జలాలకు అనుమతులు సాధించింది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 3 ఏండ్లు అయినా ఒక్క ప్రాజెక్టుకు అనుమతులు సాధించలేదు. ఇప్పుడు ఆ అనుమతులను రద్దు చేసే పరిస్థితి వచ్చిందిజిఆర్ ఎంబి ఏజెండాలో తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను అడ్డుకోవాలని చేర్చడం ఇదే మొదటి సారిఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం.ఇప్పటికైనా జీఆర్ఎంబీ ఎజెండాలో తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఉన్న ప్రతిపాదనలను అడ్డుకోవాలిఆంధ్రప్రదేశ్ కడుతున్న బనకచర్ల ప్రాజెక్టును ఎందుకు ఆపలేకపోతున్నారునమ్మక్కసాగర్ కు కేటాయించిన నీటిని ఎందుకు వదులుకుంటున్నరు.తెలంగాణ ప్రయోజనాలను



కాపాడటానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలిజయశంకర్ కి నిజమైన నివాళులు అర్పించడం అంటే మన నీటి వాటాను మనం కాపాడుకోవాలి.

ఎంపీలు వద్దిరాజు,దీవకొండలు స్వర్గీయ జయశంకర్ సార్ కు ఘన నివాళులు

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 93వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్ రావులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.?తెలంగాణ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు తోడుగా నిలిచి పోరాడారని వారు కొనియాడారు.పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్న సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావులు స్వర్గీయ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ అస్థిత్వం,?ప్రజల స్వాభిమానం, సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం జయశంకర్ తన జీవితాంతం కృషి నల్పారని శ్లాఘించారు.తెలంగాణ మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతున్న సమయంలో... 2011లో ఆయన మహనీయుడు



మనల్ని వీడివెళ్లడం బాధాకరమన్నారు.?తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు అమూల్యం అని ఎంపీలు వద్దిరాజు,దీవకొండలు వివరించారు.

ఉద్యమ స్ఫూర్తిని జనంలో రగిలించినగొప్ప మేధావి జయశంకర్ సార్ కవిత

హైదరాబాద్06: తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా జీవితం మొత్తం అంకితభావంతో పని చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొనియాడారు. జయశంకర్ సార్ జయంతి నేపధ్యంలో అయనకు నివాళులర్పించారు.కవిత మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను నిరంతరం ప్రశ్నిస్తూ, తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెప్పేవారు. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో తమను తాము పాలించుకోవాలని పరితపించేవారు. ఆ క్రమంలోనే ఎల్లప్పుడూ ఉద్యమ స్ఫూర్తిని జనంలో రగిలించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులని అన్నారు.సాధించిన తెలంగాణలో అన్ని వర్గాలకు సమాన



అవకాశాలు దక్కాలని, సామాజిక తెలంగాణ కావాలన్న వారి ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సామాజిక తెలంగాణ సాధనకై తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాడుతుందని అన్నారు.

పంద్రాగస్టు వేడుకలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ 06: పంద్రాగస్టు వేడుకలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి , అదనపు డీసీపీ వెంకటరమణతో కలిసి వివిధ శాఖల అధికారులతో పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేడుక సజావుగా సాగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక వద్ద సీటింగ్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశభక్తి పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం కురిసినా ప్రోగ్రాం కు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని.. ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. స్టాల్స్, శకటాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి:వివిధ శాఖల పనితీరు తెలిసేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఆర్టీసీ, వైద్యశాఖ, పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల పనితీరు తెలిసేలా ప్రత్యేక స్టాల్స్ , శకటాలు ఏర్పాటు చేయించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే రుణాలతో కూడిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో తయారుచేస్తున్న ఉత్పత్తులను ప్రదర్శించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల శకటం, డ్రగ్స్



నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలతో శకటం ఏర్పాటు చేయాలన్నారు.ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా తీసుకుంటున్న చర్యలతో స్టాల్ ఏర్పాటు చేయాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్, ఫైరింజన్ అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, పార్కింగ్ లో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రశంసా పత్రాలు అందించేందుకు ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను ఎంపిక చేయాలని సూచించారు.వేడుకలకు హాజరయ్యే అతిథులు, మీడియా కు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అవసరమైన తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలి అని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మార్పు కోసం సిపిఐ పోరాటం...

- **సంక్లిష్ట ఆర్థిక పరిస్థితుల్లో భారత్.. ముప్పులో ప్రజాస్వామ్యం**
- **సెప్టెంబర్ 1న ఢిల్లీలో లక్షలాదిమందితో భారీ ప్రదర్శన నిర్వహిస్తామని వెల్లడి**
- **సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు**
- **తల్లంపాడులో ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర**

పాలేరు, 06: దేశం ప్రస్తుతం సంక్లిష్ట ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటోందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా ప్రజాస్వామ్యం ముప్పులో పడిందని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు సంవన్న వర్గాలకు సానుకూలంగా మారడంతో పేదలు మరింత పేదలవుతున్నారని ఆయన విమర్శించారు.సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర గురువారం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో ఎర్రజెండాల రెపరెపలు, డప్పుల మోతలు, నినాదాల మధ్య ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ...దేశంలో పెరిగిన సంపద కేవలం కొద్దిమంది కార్పొరేట్ శక్తుల చేతుల్లోనే బంధీ అయిందని, ఆర్థిక అసమానతలు మునుపెన్నడూ లేనంతగా పెరిగిపోయాయని అన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా దేశ అప్పులు విపరీతంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. మోడీ అధికారంలోకి వచ్చేనాటికి దేశ అప్పు రూ.55 లక్షల కోట్లు ఉండగా, ప్రస్తుతం అది రూ.201 లక్షల కోట్లకు చేరిందన్నారు. దేశం ఆర్థికంగా పతన అంచున ఉన్నప్పటికీ, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ధరల నియంత్రణపై ప్రభుత్వం పూర్తిగా పట్టుకోల్పోయిందని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితి నెలకొందన్నారు. నిత్యావసర వస్తువులను నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు.ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉద్యోగాల కల్పన విషయాన్ని పూర్తిగా మరిచిపోయిందని, దేశంలో నిరుద్యోగం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందన్నారు. నాలుగు లేబర్ కోడ్లు, సాగు చట్టాలు కేవలం అంబానీ, అదానీల



వంటి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే తీసుకొచ్చారని, సాగు చట్టాల కారణంగా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు.రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, వీ బి జీ?రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై బుల్లెట్లు ప్రయోగించడం దారుణమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఏకపక్ష, నియంతృత్వ విధానాల వల్ల దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని హేమంతరావు పేర్కొన్నారు.సిపిఐ జాతీయ పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని, ఈ యాత్రల అనంతరం సెప్టెంబర్ 1న ఢిల్లీలో లక్షలాదిమందితో భారీ ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, మహమ్మద్ సలాం, బిజీ క్లెమేట్, అజ్మీర రామ్మూర్తి, ఖమ్మం రూరల్ మండల నాయకులు చిన్న వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, ఉన్నం బంగారం, చెరుకుపల్లి భాస్కర్, బానోతు రామ్‌కోటి, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పగిళ్ళ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

15 లక్షల విలువైన 115 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం

నంద్యాల 06: నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అతీ.జెనీ.52/2025, ఐ/రావఇ. 305(జీ), 331(4) ఐజో కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగిలించబడిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు నంద్యాల జిల్లా పోలీసులు తెలిపారు. 2025 సంవత్సరం మార్చి నెల 7 వ తేదీన సాయంత్రం సుమారు 7 గంటలకు ప్రాంతంలో శివ సాయి గార్డెన్ లో నివసిస్తున్న ఫిర్యాదిదారుడు కోదండరామిరెడ్డి, అతని భార్య నిత్యవసర సరుకుల నిమిత్తం ఇంటి నుండి బయటకు వెళ్లగా ఇదే సమయంలో ఇంటిలో దొంగతనం జరిగిందన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.సదరు కేసులో నిందితుల ఆచూకీపై పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, గౌరవ నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షారాణ్, ఎఖూ గారి ఆదేశాలమేరకు, నంద్యాల సబ్ డివిజనల్ ఆఖ శ్రీమతి సుస్మిత, ఎఖూ గారి పర్యవేక్షణలో, నంద్యాల తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్. ఈశ్వరయ్య మరియు నంద్యాల అఊ ఇన్‌స్పెక్టర్ పి. సురేష్ కుమార్ ఆధ్వర్యంలో



ప్రత్యేక పోలీసు బృందం 06-08-2026న నంద్యాల పట్టణంలోని రైతునగర బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో పోలీసులను గమనించిన ఒక అనుమానితుడు తప్పించుకునేందుకు ప్రయత్నం చేయగా అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా, సదరు వ్యక్తి పై కేసులో తన ప్రమేయాన్ని స్వచ్ఛందంగా అంగీకరించాడు. అనంతరం అతడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.

ఖో – ఖో గడ్డ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ 06: ఆళ్లగడ్డ వై,పి,పీ,ఎం గవర్నమెంట్ హై స్కూల్ క్రీడా మైదానంలో ప్రధానోపాధ్యాయుడు వీర రాఘవయ్య ఖో – ఖో కోర్టును క్రీడాకారులు మరియు వ్యాయామ ఉపాధ్యాయునిరాలు రాణిమ్మ సమక్షంలో కోర్టుకు పూజ చేసి ఖో –ఖో ఆటను ప్రారంభించారు వీర రాఘవయ్య మాట్లాడుతూ గతంలో 1993 సంవత్సరం నుండి 2003 సంవత్సరం వరకు కర్నూలు జిల్లా జట్టుకు 5 మంది క్రీడాకారులు కేవలం ఆళ్లగడ్డ నుండి ఖో – ఖో జిల్లా జట్టుకు ఆడేవారని గతంలో నా మిత్రులైనటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు పి ప్రభాకర్, విజయ భాస్కర్, ఆళ్లగడ్డ ను కర్నూలు జిల్లాలోనే క్రీడలలో ఖో –ఖో ఫుట్బాల్, వాలీబాల్ అథ్లెటిక్స్ లలో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పథకాలను, పి,ప్రభాకరు , విజయ భాస్కర్ వారి ఆధ్వర్యంలో సాధించడం జరిగింది గత 2 సంవత్సరాల నుండి వివిధ క్రీడాంశాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు , క్రీడల్లో జిల్లా రాష్ట్ర పోటీలలో పాల్గొని పథకాలను సాధించారు ఖో –ఖో పూర్వ వైభవాన్ని తీసుకురావాలని సంకల్పంతో స్వతహాగా ఖో ఖో క్రీడాకారిని అయినా వ్యాయామ ఉపాధ్యాయురాలు రాణమ్మ మెరుగైన శిక్షణ ఇచ్చి మంచి ఫలితాలు తీసుకురావాలని ఆశయంతో ముందుకు వెళ్తున్నారు అని ప్రధానోపాధ్యాయుడు వీర రాఘవయ్య తెలిపారు

2 కాదు, 50 శాతం బీసీ రిజర్వేషన్లు అడుగుదాం
తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

మొదటిపేజీ తరువాయి...

ఉన్నారు, ఆ వెనుకబాటుతనాన్ని నిర్మూలిస్తామని ఇవాళ ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిచ్చారు.ఎస్సీ మిత్రుల గురించి ఒకసారి ఆలోచించండి. ఇన్ని సుద్దులు చెప్పే మోడీ పరిపాలనలో లక్షలాది బ్యాక్లాగ్ ఎస్సీ, ఎస్టీ పోస్టులు పెండింగ్ ఉన్నాయి. ఈ సామాజిక న్యాయ పోరాటంలో మనం సంకల్పం తీసుకుందాం. బ్యాక్‌లాగ్ ఉన్న ప్రతి ఎస్సీ, ఎస్టీ పోస్టుని ఇచ్చేంతవరకు మనం పిడికిలెత్తి పోరాటం చేద్దాం. ఎస్సీ మిత్రులకు అండగా నిలబడదామని అన్నారు.అబ్జుల్ కసాబ్ లాంటి ఉగ్రవాదిని అయినా, చిన్నారులపై దారుణాలకు పాల్పడిన వారినైనా, చట్టం, రాజ్యాంగం చూపిన మార్గంలోనే శిక్షిస్తుంది. అదే రాజ్యాంగం అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం చేయాలని కూడా చెబుతోంది. ఈ ధర్మ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె అన్నారు.

కొనసాగుతున్న ఆయూష్ మెడికోల అందోళన

హైదరాబాద్06: తెలంగాణ ఆయుష్ హౌస్ సర్జన్స్ అండ్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆయుష్ వైద్య విద్యార్థులు స్టైఫండ్ పెంపు కోసం నిరవధిక సమ్మె చేపట్టారు. ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నప్పటికీ, తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా స్టైఫండ్ పెంపు కోసం ప్రభుత్వానికి వందలసార్లు విజ్ఞప్తులు చేసినా ఎలాంటి ఫలితం లేకపోయిందని విద్యార్థులు పేర్కొన్నారు. “ఆయుష్ వైద్యుల సేవకు గౌరవం ఇవ్వాలి? న్యాయమైన స్టైఫండ్ మా హక్కు” అని వారు నినదించారు. “ఇది సమ్మె కాదు? మా ఆవేదన” అంటూ తమ సమస్యను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. తెలంగాణలో ఆయుష్ వైద్య విద్యార్థులకు అందుతున్న స్టైఫండ్ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అత్యంత తక్కువగా ఉందని వారు ఆరోపించారు. వెంటనే స్టైఫండ్ పెంపుపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆచార్య జయశంకర్ ఆశయాలే అందరికీ ఆదర్శం

జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగష్టు 06: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు.ఆచార్య జయశంకర్ జయంతి నందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్దే అనిల్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ ఆకాష్, వైస్ చైర్పర్సన్ ఎండి. అహ్మద్, పీఏసీఎస్ ప్రతినిధి అలీబిన్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 06: ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలను అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని దండేపల్లి మండలంలో ప్రతిపాదిత తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి మండలంలోని వెంకటాపూర్, కర్ణపేటలో గుర్తించిన స్థలాలను మండల తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో దండేపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 110 లో ఒక ఎకరం ప్రభుత్వ భూమిని, కర్ణపేట కుగ్రామంలో సర్వే నంబర్ 191లో ఒక ఎకరం ప్రభుత్వ భూమిని పరిశీలించడం జరిగిందని తెలిపారు. కార్యాలయాల నిర్మాణానికి అనువైన పరిస్థితులు, స్థల విస్తీర్ణం, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం దండేపల్లి మండల



తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలలో పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అందించిన సేవలు అనిర్వచనీయమైనవని, తెలంగాణ ప్రజలందరినీ ఏకాతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్ హరిత

భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశం

జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగష్టు 06: జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ కె. హరిత గురువారం సాధారణ తనిఖీల్లో భాగంగా నందర్శించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల) నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ నిఘా వ్యవస్థ, అగ్నిమాపక పరికరాలు, ద్వంద్వ తాళాల విధానం, భద్రతా ఏర్పాట్లపై ఆరా తీసిన కలెక్టర్, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అన్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే, ఈవీఎంల నిర్వహణకు సంబంధించిన రికార్డులు, గోదాంలోకి ప్రవేశ--నిష్క్రమణ వివరాలను పరిశీలించి, నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.






ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

జిల్లాలోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామ శివారులో గల 79, 80 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూమిని కాగజ్ నగర్ రాజస్వ అధికారి చెన్నూరి కిష్టయ్య, రెవిన్యూ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు కాపు వాడలో ఓ వ్యక్తి రహదారిని ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నాడని, ఓ వెంచర్ లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని ప్లాట్లు చేశారని వచ్చిన ఆరోపణలపై అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు, భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులకు హద్దులు నిర్ధారించి స్వాధీన పరుచుకోవాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మధుకర్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, రెవెన్యూ, మున్సివల్ అధికారులు పాల్గొన్నారు

వీధి దీపాలు వెలగక లక్ష్మీనగర్‌లో అంధకారం

13, 14 వార్డుల ప్రజల అవస్థలు.. అధికారులు స్పందించాలని విజ్ఞప్తి

జననినాదం,వాంకిడి/ ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగష్టు 06: వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో 13, 14 వార్డుల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వీధులు అంధకారంలో మునిగిపోవడంతో కాలనీవాసులు భయాందోళనలకు గురవుతున్నారు.చీకటి కారణంగా పాములు, తేళ్లు వంటి విషసర్పాలు సంచరిస్తున్నాయని, రాత్రి సమయంలో ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు అత్యంత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ సమస్యను పలుమార్లు గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత వార్డు సభ్యుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చి హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు, గెలిచిన తర్వాత కాలనీ సమస్యలను పూర్తిగా విస్మరించారని వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పనిచేయని వీధి దీపాలను మరమ్మతు చేసి వెలిగేలా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నాను.ప్రమాదాలు సంభవించకముందే అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరుతున్నారు.



కాంగ్రెస్‌లో కుట్ర రాజకీయాలు సహించం

'నేను ఈ నేలపై పుట్టిన ఆదివాసి బిడ్డనే.. నాన్-లోకల్ అనడం దివాళాకోరుతనం'
పార్టీని బలహీన పర్చేవారికి కార్యకర్తలే తగిన బుద్ధి చెబుతారు
డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగష్టు 06: కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో వ్యక్తిగత స్వార్థం, పదవుల రాజకీయాల కోసం కొందరు నాయకులు కావాలనే వర్గ విభేదాలను రెచ్చగొడుతూ పార్టీని బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆరోపించారు. ఇలాంటి కుట్ర రాజకీయాలను కార్యకర్తలు ఎప్పటికీ సహించరని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గురువారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కలిసి కొందరు కార్యకర్తలను ప్రలోభపెట్టి హైదరాబాద్ గాంధీభవన్‌కు తీసుకెళ్లి తనపై ఆరోపణలు చేయించారని ఆరోపించారు. ఇది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాకుండా కొందరు నాయకులు ఆడుతున్న రాజకీయ నాటకమని విమర్శించారు.'నన్ను నాన్-లోకల్ అనడం అవమానమే'తనను నాన్-లోకల్‌గా చిత్రీకరించడం జిల్లా ప్రజలను, ఆదివాసీ సమాజాన్ని అవమానించడమేనని సుగుణక్క అన్నారు. తాను సిర్పూర్ (యూ) మండలం పుల్లార గ్రామంలో జన్మించి, ఈ నేలపై పెరిగిన ఆదివాసి బిడ్డనని పేర్కొన్నారు. ఈ మట్టిపై తనకు ఉన్న హక్కును ప్రశ్నించే నైతిక అధికారం ఎవరికీ లేదన్నారు.'పార్టీ మారలేదు.. అధిష్ఠానం నమ్మకమే పదవులు'1995లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీటీసీగా గెలిచినప్పటి నుంచి ఇప్పటి వరకు పార్టీ మారలేదని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చిందని, అనంతరం తన పనితీరు, పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించిన అధిష్ఠానం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిందని చెప్పారు. ఆ నిర్ణయాన్ని కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రశ్నించడం అంటే పార్టీ అధిష్ఠానాన్నే సవాల్ చేయడమేనని వ్యాఖ్యానించారు.



క్రమశిక్షణ దెబ్బతీస్తే సహించం

పదవులు రాక అసంతృప్తిని పార్టీపైకి మళ్లిస్తూ కార్యకర్తలను రెచ్చగొట్టి కాంగ్రెస్ ప్రతిష్ఠను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆమె విమర్శించారు. తాను ఎవరిపైనా కక్షతో రాజకీయాలు చేయనని, కానీ పార్టీ క్రమశిక్షణను దెబ్బతీసే చర్యలను మాత్రం సహించబోనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వ్యక్తుల పార్టీ కాదని, కార్యకర్తల పార్టీ అని, అందరికీ సమాన గౌరవం లభించేలా పనిచేస్తున్నానని తెలిపారు.
పార్టీని ధిక్కరించి అధిష్ఠానం నిర్ణయాలను బహిరంగంగా వ్యతిరేకిస్తున్న వారిపై కాంగ్రెస్ అధిష్ఠానం తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పార్టీ జెండా కింద ఐక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, మండల అధ్యక్షులు రాపర్తి మురళి, మీర్ కాసిమ్ ఇమ్రాన్, సుజియత్, రషీద్, కిషన్ గౌడ్, గణపతి, మెంగజీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదవేణి మల్లేష్, తారీక్, కట్కర్ భీమ్రావు, శోభన్, చిరంజీవి, ప్రకాష్, బాదు పటేల్, శంకర్, పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా కో-ఆర్డినేటర్ కోవ ఇందిరా, ఆత్మ చైర్మన్ గడ్డల సత్తయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కమల్ నాథ్ రెడ్డి, నాంపల్లి శంకర్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుజాయిత్ ఖాన్, మెంగజీ, రషీద్, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంతో నేల సారాన్ని పరిరక్షించుకోవచ్చు

ఏఈఓ ప్రీతి పవార్
పాములవాడలో సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

జననినాదం,సిర్పూర్(యు),ఆగష్టు 06: సేంద్రీయ వ్యవసాయాన్ని అవలంబించడం ద్వారా రైతులు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని దీర్ఘకాలం పరిరక్షించుకోవచ్చని వ్యవసాయ విస్తరణాధికారిణి (ఏఈఓ) ప్రీతి పవార్ అన్నారు. గురువారం సిర్పూర్ (యు) మండలంలోని పాములవాడ గ్రామంలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల నేలలోని సూక్ష్మజీవులు నశించి భూసారం క్షీణిస్తోందని, పశువుల ఎరువు, కంపోస్ట్, జీవామృతం, ఘన జీవామృతం వంటి సేంద్రియ ఎరువులను వినియోగించడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పంటల నాణ్యత, దిగుబడి కూడా పెరుగుతాయన్నారు. సహజ వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అమలు చేసి సేంద్రియ సాగు వైపు అడుగులు వేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టేకం శాంతాబాయి, పటేల్ శంకుర్షా, మాణిక్‌రావు, సీఆర్పీ మెస్రం తీర్థ, జుగ్నాకా కౌసల్యతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.



ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలి

ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 06: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే విధంగా కష్టపడి చదవాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ అన్నారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా కష్టపడి చదవాలని, ప్రభుత్వ సేవలలో అవకాశాలు, పోటీ పరీక్షలకు క్రమశిక్షణతో సన్నద్ధం కావాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, క్రీడలలో పాల్గొని విద్యార్థులతో మాట్లాడి వారి భవిష్యత్తు లక్ష్యాల వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ శిరీష, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



దొంగతనాల ముఠా అరెస్ట్

12 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

హైదరాబాద్06: వివిధ కమిషనరేట్ల పరిధిలో వరుసగా ఇళ్ల తాళాలు వగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్‌జిల్లా నేరస్థులతో పాటు ఒక చోరీ సొత్తు గ్రహీతను జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 12,00,000 విలువైన బంగారు, వెండి ఆభరణాలు, వాహనాలు మరియు పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఘటన వివరాలు: పోలీసు కథనం ప్రకారం.. ప్రధాన నిందితుడు దేరంగుల హరిబాబు అలియాస్ నాని గత జూన్ 2026లో జైలు నుండి విడుదలయ్యాడు. జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత తన్నీరు సూర్య, నరాల రాహుల్‌లతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి మళ్లీ వరుస ఇళ్ల దొంగతనాలకు తెరలేపాడు. నిందితుడు హరిబాబుపై గతంలో 27 కేసులు, సూర్యపై 13 కేసులు, రాహుల్‌పై 3 కేసులు నమోదు కాగా, వీరిపై పాత నేర చరిత్ర ఉంది.ఈ ముఠా ఇటీవల గౌరారం, సంగారెడ్డి టౌన్, పోచారం ఐటీ కారిడార్, నాగోల్, కుషాయిగూడ, మేడిపల్లి, వనస్థలిపురం పోలీసు స్టేషన్ల పరిధిలో మొత్తం 11 నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది.

కెజిబివిలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జననినాదం, తిర్యాణి 06: తిర్యాణి మండలంలోని మాణిక్యాపూర్ కెజిబివి విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తిర్యాణి మండల విద్యాధికారి కె అంజయ్య తెలిపారు. ఈ పోస్టుకు మహిళ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.7వ తరగతి ఉత్తీర్ణులై , 18 నుండి 45 మధ్య వయస్సు కలిగి, తిర్యాణి మండల నివాసి అయి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు సంభందిత ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 11లోగా మాణిక్యాపూర్ లోని కెజిబివి విద్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

జోడేఘాట్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగష్టు 06: పోరాట గడ్డ జోడేఘాట్‌లో ఈ నెల 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల పోస్టర్లను జోడేఘాట్ పోరు గ్రామాల నిర్వహణ కమిటీ నభ్యులు గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీఓ అంజత్ పాషా, ఎస్సై శ్రీకాంత్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్‌లను కలిసి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం వారి సమక్షంలో గోడపత్రికలను విడుదల చేశారు.కార్యనిర్వాహక కమిటీ నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీ పోరాటాల స్ఫూర్తి నిలయమైన జోడేఘాట్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఆదివాసీలు,



ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి 'చలో జోడేఘాట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పోరు గ్రామాల వ్యవస్థాపకుడు పెందోర్ రాజేశ్వర్, తుడుందెబ్బ జిల్లా ముఖ్య సలహాదారు కనక ప్రభాకర్, ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యనిర్వహణ కమిటీ చైర్మన్ రాయి సిడం జంగు, కన్వీనర్ ఆత్రం లక్ష్మణ్, సభ్యులు ఆత్రం సోనేరావు, పెందూర్ లక్ష్మణ్‌తో పాటు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

భూ భారతి పోర్టల్ పై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 06: జిల్లాలో భూభారతి ఆపరేటర్లుగా ఎంపిక కాబడిన జూనియర్ సహాయకులు భూభారతి పోర్టల్ పై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తో కలిసి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతి పోర్టల్ వినియోగం, విధివిధానాలపై జూనియర్ సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి పోర్టల్ ద్వారా భూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, సేవల వేగం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. శిక్షణలో బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా నేర్చుకుని, పోర్టల్‌లోని అన్ని మాడ్యూళ్లపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజల



నుంచి వచ్చే దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా సకాలంలో పరిష్కరించి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. భూభారతి పోర్టల్ నిర్వహణలో ఖచ్చితత్వం, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రెవెన్యూ సేవల అమలులో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని



తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భూభారతి పోర్టల్‌లో దరఖాస్తుల నమోదు, పరిశీలన, డిజిటల్ ప్రాసెసింగ్, భూ రికార్డుల నిర్వహణ, వివిధ సేవల అమలు, సాంకేతిక అంశాలు, సమస్యల పరిష్కార విధానాలపై మాస్టర్ ట్రైనర్లు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, రెవెన్యూ శాఖ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, వివిధ మండలాలకు చెందిన జూనియర్ అసిస్టెంట్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత--పచ్చదనానికి ప్రాధాన్యం

సీతగొంది పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం
విద్యార్థులకు టీ--షర్టు, నెక్కర్లు పంపిణీ

సిర్పూర్ (యు) మండలం సీతగొంది గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం మొక్కల నాటి, విద్యార్థులకు అవసరమైన వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు ఆడ వెంకటేష్ ఆదేశాల మేరకు మండల కోఆర్డినేటర్ ఆత్రం మాధవరావు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు టీ-షర్టు, నెక్కర్లు, బోరోప్లస్ సబ్బులను పంపిణీ చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో విద్యార్థుల సంక్షేమం, వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్ల పెంపు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి యంగ్ ఇండియా



ఫౌండేషన్, హైదరాబాద్ ప్రతినిధులు పూనం అగర్వాల్, పూజా లాల్వాని, అర్జున్ కేడియా, ప్రదీప్ గుప్తా, జయంతి సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆత్రం జాలీషావ్, సీఆర్‌పీ ఆత్రం హన్మంత్‌రావు, కే. బాపు, తిరుమన్‌రావు, ఉపాధ్యాయులు రమేష్, జంగు, హన్మంత్‌రావు (కారోబరి), విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంగి సమస్యలపై డీఎఫ్‌వోకు వినతి

జననినాదం,తిర్యాణి 06: ఉమ్మడి మంగి గ్రామపంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్ రాయిసిడం వినోద్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు గురువారం ఆసిఫాబాద్‌లో జిల్లా అటవీ అధికారి (డీఎఫ్‌వో) బాలమణిని కలిసి వినతిపత్రం అందజేశారు. అటవీ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అంశాలు, గ్రామాభివృద్ధికి ఆటంకంగా మారిన సమస్యలు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. వినతిని స్వీకరించిన డీఎఫ్‌వో బాలమణి సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, అచ్యుత్‌రావు, పటేల్ గణేష్, రాంషా, చిన్ను, ఎస్.కే. ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

మంగి గ్రామాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు వినతి

జననినాదం,తిర్యాణి 06: మంగి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్ల నిర్మాణం, గ్రామానికి అవసరమైన షెడ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును గురువారం మంగి సర్పంచ్ వినోద్ కుమార్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తుంరం గోపాల్ కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులు, గ్రామస్థుల అవసరాల దృష్ట్యా షెడ్ల నిర్మాణం అత్యవసరమని, గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఆత్రం సక్కు గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులపై సంబంధిత



అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంగి ఉప సర్పంచ్ శ్రీకాంత్, అచ్చుత్ రావు పటేల్, మేస్రం గణేష్, ఆత్రం చిన్ను, రాంషా, ఎస్ కే ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ రాజీనామా చేయాల్సిందే

- మాజీ మంత్రి అనిల్

కోవూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఆఆఅ నియామకాల్లో అక్రమాలకు పాల్పడిన మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్షలు చేపట్టారు. ఈ నిరసన దీక్షలకు మాజీ మంత్రి, జూఖీ కాంగ్రెస్ పార్టీ ఖంఅ నభ్యులు డా. పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కు పలువురు నాయకులు పార్టీ ఖండువాలు కప్పి ఆహ్వానం పలికారు. దీక్షలో మాట్లాడిన అనిల్... కూటమి ప్రభుత్వ మోసాలపై విమర్శలు గుప్పించారు. ఆఆఅ లో లోకేష్ కి నచ్చిన వారికే ఉద్యోగాలు ఇచ్చారని, కనీన అర్హతలు పట్టించుకోలేదని ఆరోపించారు. లోకేష్ కి ఉద్యోగం వస్తే చాలు అనే ధోరణిలో చంద్రబాబు ఉన్నారని అన్నారు. నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.

వైసీపీ పాలనలో సచివాలయాలను ఏర్పాటు చేసి లక్షకు పైగా ఉద్యోగాలిస్తే అప్పటి ప్రతిపక్షం ధర్నాలు చేయడం చూసామా అని ప్రశ్నించారు. నిబంధనలకు లోబడి ఉద్యోగ నియామకాలు చేపట్టాం కనుక, ఎక్కడా తప్పులకు అవకాశం రాలేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు పేకాటను కూడా క్రీడల లిస్టులో చేర్చి ఉద్యోగాలిచ్చిన వైనం కూటమి పాలనలోనే చూస్తున్నామని విమర్శించారు. కేంద్ర మంత్రిని ఆదర్శంగా తీసుకుని లోకేష్ కూడా తన పదవికి రాజీనామా చేయాలని అనిల్ డిమాండ్ చేశారు.

2029లో అధికారం మాదే....

జగన్ ఎక్కడికి వెళ్లినా ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని... అయనంటే ఏపీ ప్రజలకు చెక్కుచెదరని అభిమానం ఉందని అన్నారు. జగన్ తన పాలనలో టెంకాయ కొట్టి చేసిన పనులను చంద్రబాబు పేర్లు మార్చి ప్రారంభోత్సవాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఏపీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, 2029 ఎన్నికల్లో కూటమి పార్టీలకు చావుదెబ్బ తప్పదని, వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

గద్దర్, జయశంకర్ ఆశయాలే స్ఫూర్తి

డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 06: జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో ప్రజాకవి గద్దర్ వర్ధంతి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గద్దర్, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. గద్దర్ తన పాటల ద్వారా సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ప్రజాకవి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సామాజిక న్యాయం,



సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాపర్తి మురళి, మీర్ కాసిమ్ ఇమ్రాన్, సుజియత్, రషీద్, కిషన్ గౌడ్, గణపతి, మెంగాజీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదవేణి మల్లేష్, తారీక్, కట్కర్ భీమ్రావు, శోభన్, చిరంజీవి, ప్రకాష్, బాదు పటేల్, శంకర్, పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా కో-ఆర్డినేటర్ కోవ ఇందిరా, ఆత్మ చైర్మన్ గడ్డల సత్తయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కమల్‌నాథ్ రెడ్డి, నాంపల్లి శంకర్, డీసీసీ కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వద్దు

కాంగ్రెస్ ప్రజాపాలనలో రోడ్డున పడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు
యధావిధిగా కార్మికులతో మధ్యాహ్న భోజన నిర్వహణ కొనసాగించాలి
- దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి
మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతి...

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 06: తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం రోజున లక్షెట్టిపేట మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్మికులతో నాణ్యమైన భోజనం నిర్వహణ జరుగుతుంది. గత 15, 20 సంవత్సరాలుగా కార్మికులు పని చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలిస్తే ప్రతినెలా 10,000/- రూపాయలు వేతనం చెల్లిస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మికులు అధికారంలోకి తెచ్చారు. నేడు ఈ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వమే మధ్యాహ్న భోజనం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం చేసింది.



ఈ నిర్ణయం సరైంది కాదన్నారు గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్న కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. కొన్నివేల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన ప్రజాపాలనలో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు స్పందించి మధ్యాహ్న భోజన నిర్వహణను యధావిధిగా కార్మికులతోనే కొనసాగించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు కాంతమ్మ, శంకరమ్మ భాగ్య పోశమ్మ, లక్ష్మి మల్లవ్వ అనసూయ జానకి వనిత వెంకవ్వ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో ఈనెల 8,9,10న శతావధానం కార్యక్రమం..

జననినాదం ప్రతినిధి మంచిర్యాల,ఆగస్టు 6: మంచిర్యాల జిల్లా సాహితి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 8,9,10వ తేదీలలో పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ (మార్వాడి) మందిరంలో డాక్టర్ మారేపల్లి వెంకటరమణ శతవధనశీ ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు దండ నాయకుల వామన్ రావు,అల్లాడి శ్రీనివాసులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాగే ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

పోలీసు జాగిలం 'రాజా' మృతి.

రాయచోటి, ఆగస్టు 06: చాలా కాలంగా పోలీసు సేవలు అందించిన పోలీసు జాగిలం రాజు అనారోగ్యంతో గురువారం మృతి చెందింది.నివాళులర్పించిన జిల్లా పోలీసులు.?క్యాన్సర్‌తో పోరాడి కన్నుమూసిన 'రాజా'. మెరుగైన వైద్యం అందించినప్పటికీ దక్కని ఫలితం..?వీఐపీ బందోబస్తు, కీలక సమావేశాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమర్థవంతంగా పనిచేసిన జాగిలం.?రాయచోటి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో అధికారిక పోలీసు లాంఛనాలతో 'రాజా' అంత్యక్రియలు.?జాగిలం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్



కునుబిల్లికార్యక్రమంలో పాల్గొన్న రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్, సీఐలు వెంకటాచలపతి, రోషన్, కృష్ణంరాజు నాయక్?అశ్రునయనాలతో పోలీసు జాగిలానికి వీడ్కోలు పలికిన ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా నైనీ బొగ్గు తెలంగాణ గడ్డపైకి

రాష్ట్ర విద్యుత్ అవసరాలకే మొదటి ప్రాధాన్యం - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

జననినాదం,మంచిర్యాలప్రతినిధి, ఆగస్టు 6: సింగరేణి చరిత్రలో ఆగస్టు 6. మరో చిరస్మరణీయ రోజు. ఒడిశాలోని సింగరేణి నైనీ బొగ్గు గని నుంచి తొలిసారిగా తెలంగాణకు బొగ్గు రవాణా విజయవంతంగా పూర్తయింది. సుమారు 1,131 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం చేసిన తొలి బొగ్గు రైల్వే రేకు గురువారం ఉదయం మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రం లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని చేరుకోవడంతో ఎస్టీపీపీ ఆవరణలో ఉత్సాహం, సంబరాలు వెల్లివిరిశాయి.ఈ సందర్భంగా విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు వీడియో సందేశం ద్వారా సింగరేణి కార్మిక కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తున్న సింగరేణి, ఇప్పుడు ఒడిశా గని నుంచి కూడా రాష్ట్రానికి బొగ్గు తెచ్చి చరిత్ర సృష్టించిందని కొనియాడారు. రాష్ట్ర విద్యుత్ అవసరాల తీర్చడమే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని, ఆ దిశగా సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంస్థ విస్తరణ, బలోపేతానికై ప్రజా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, ఇటీవల తాడిచెర్ల-2, మణుగూరు డిప్‌సైడ్ బ్లాకులను సాధించామని తెలిపారు. సింగరేణి కేవలం తెలంగాణకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా విస్తరించాలని, క్రిటికల్, రేర్ ఎర్త్ మినరల్స్ రంగంలోనూ అడుగుపెట్టి ప్రపంచ స్థాయి మైనింగ్ సంస్థగా ఎదగాలని ఆకాంక్షించారు.4000 టన్నుల జి-10 గ్రేడ్ బొగ్గు ఒడిశాలోని హిండోల్ రైల్వే సైడింగ్ నుంచి బయలుదేరిన తొలి రేకులో 59 బాక్స్ వేగన్ల ద్వారా 4000 టన్నుల జి-10 గ్రేడ్ బొగ్గు తెలంగాణకు చేరింది. ఈ బొగ్గును రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం మాత్రమే వినియోగించనున్నారు. ఈ చారిత్రక రవాణాకు సహకరించిన తెలంగాణ, ఒడిశా ప్రభుత్వాలు, భారతీయ రైల్వేలు, సంబంధిత అధికారులు, ఉద్యోగులకు సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎస్టీపీపీకి చేరుకున్న తొలి నైనీ బొగ్గు రేకుకు సంస్థ



డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈఎండ్ఎం) ఎం. తిరుమలరావు కు ఘన స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అనంతరం కోల్ యార్డులో అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రారంభించారు.ఇంతకాలం ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేసిన సింగరేణి, తొలిసారి ఇతర రాష్ట్రంలోని తన గని నుంచి స్వరాష్ట్రానికి బొగ్గు దిగుమతి చేసుకోవడం నిజంగా చారిత్రక ఘట్టమని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ అన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు పెద్దపీట వేసేందుకే నైనీ బొగ్గు సరఫరా ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సహకారంతో సింగరేణికి మరిన్ని గనులు త్వరలో దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.800 మెగావాట్ల యూనిట్ నిర్మాణంలో రాష్ట్ర విద్యుత్ అవసరాల తీర్చడంలో ఎస్టీపీపీ కీలకంగా ఉందని, ప్రస్తుతం అదనంగా 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ యూనిట్ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని డైరెక్టర్ (ఈఎండ్ఎం) ఎం. తిరుమలరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడి సిహెచ్ చిరంజీవి, జీఎం ఎం. నరసింహ రావు, జీఎం (ఈ డ ఎం) సూర్యనారాయణ రాజు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ వీరభద్రం, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, కనీస వేతనాల కమిటీ చైర్మన్ జనప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్ తదితర అధికారులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రక ఘట్టాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు.

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి 92వ జయంతిని ఘనంగా నిర్వహించిన బీసీ సమాజ్

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 06: తెలంగాణ జాతిపిత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్త అయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి 92వ జయంతి సందర్భంగా బీసీ సమాజ్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంచిర్యాల ఐబి మున్సిపల్ ఆఫీస్ రోడ్డు చౌరస్తాలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ తన జీవితాన్నంతా అంకితం చేశారని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి ఆయన మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఆయన ఆశయాలను పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా బీసీలు, బలహీన వర్గాలు, యువత, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ సమాజంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, విద్యా అభివృద్ధి కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ప్రస్తుతం రాష్ట్రంలో బీసీల ప్రయోజనాలకు విరుద్ధమైన పాలన కొనసాగుతోందనే భావన ప్రజల్లో పెరుగుతోందని అన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో తగిన ప్రాతినిధ్యం అవకాశాలు పొందలేక తమ అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీలపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షలు దాడులను సంఘటితంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీసీ వర్గాలకు చెందిన వివిధ కులాలు ఐక్యంగా ముందుకు వస్తేనే సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం రాజ్యాధికార సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం



ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీల సంక్షేమం, భద్రత, విద్య, ఉపాధి మరియు రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని కోరారు.బీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన, రాజకీయ ప్రాతినిధ్యం పెంపు కోసం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మరింత సంఘటితంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోబీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్. బొలిశెట్టి లక్ష్మణ్. బీసీ సమాజ్ జిల్లా నాయకుడు. ఎదునూరి రమేష్. వీర్ల మదన్. విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగంటి శ్రీనివాస్ కార్పెంటర్ సంఘ మంచిర్యాల్ అధ్యక్షులు పెద్దోచ్ హనుమంతు. గంగపుత్ర సంఘ జిల్లా నాయకులు మంచర్ల సదానందం. కురుమ సంఘ జిల్లా నాయకులు పొట్టాల మల్లేష్. గాండ్ల తిలకేశ్వర జిల్లా నాయకులు జక్కం రవీందర్. బీసీ సమాజ్ నాయకులు బద్రి శ్రీనివాస్ వెన్నంపల్లి మురళి. గుండ్ల లక్ష్మణ్. తాటిపాముల సమ్మయ్య .దురిశెట్టి రాజేందర్ ప్రసాద్ సత్యనారాయణ చారి రాజా చారి . బండారి సత్యం. పరిపెల్లి రాజేష్. మూడేపల్లి రమేష్ .నగునూరి సారయ్య.తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

రామారావుపేట పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ శ్రీపతి బాపురావు

రికార్డుల అప్డేషన్, సంకల్ప్ గ్రామ సభలు, ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం.

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 6: గ్రామీణాభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు గురువారం జైపూర్ మండలంలోని రామారావుపేట గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు.పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న వెంటనే ఆయన అన్ని రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు క్రమపద్ధతిలో అప్డేట్ చేయాలని, ఎలాంటి బకాయిలు లేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి డి. రజిత కు సూచించారు. అదేవిధంగా గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రేపటి లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని, సంకల్ప్ గ్రామ సభలు నిర్వహణను కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టిగ్రామంలోని హట్ ట్వెలర్స్ గెజిటెడ్ వెరిఫికేషన్ ప్రక్రియను ఆగస్టు 13 లోపు పూర్తి చేయాలని, ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సిద్ధం చేయాలని ఎంపీడీఓ



పంచాయతీ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.తదుపరి ఎంపీడీఓ ఎంపియూపిఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పిల్లలకు నాణ్యతతో కూడిన, శుభ్రమైన భోజనం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కి సూచించారు.ఈ తనిఖీలో సర్పంచ్ పులి రాజశేఖర్, పంచాయతీ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది...

ఖ్యాతనపల్లి జన నినాదంఆగస్టు 6: వీధి వ్యాపారుల అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ పిలుపుమేరకు, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని మందమర్రి మండల యువజన కాంగ్రెస్ఉపాధ్యక్షులు మాయా తిరుపతి పేర్కొన్నారు.గురువారం యువజన నాయకులతో కలిసి స్థానిక పాత బస్టాండ్ లోని వీధి వ్యాపారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలునుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చిరు వ్యాపారులను వీధి వ్యాపారులను బలవంతంగా కాళీ చేపిస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతోందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో వీధి వ్యాపారులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. అర్బన్ ఎంప్లాయిమెంట్ జస్టిస్ క్యాంపెయిన్ లో భాగంగా మందమరి బస్టాండ్లో పర్యటించి వీధి వ్యాపారులు కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తోందని,రాజీవ్ గాంధీ



దేశవ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో చెన్నూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నీరటి వెంకటేష్ సోషల్ మీడియా కమ్యూనికేషన్ ఇంచార్జ్ చిప్పకుర్తి శశిధర్,జావీద్ ఖాన్, మేకల తిరుపతి,ధనుక్ అజయ్,గుమ్మడి రాహుల్ ,మోహిని నరేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చొరవతో 20 ఏళ్ల డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం -- పనుల ప్రారంభం.

ఖ్యాతనపల్లి జననినాదంఆగస్టు 6: పట్టణంలోని 17వ వార్డులో దాదాపు 20 ఏళ్లుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న సేవరేజ్ లైన్, లాటరిన్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మందమరి పట్టణ అధ్యక్షుడు తిరుమలరెడ్డి మాట్లాడుతూ ఈసమస్యకు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చొరవతో శాశ్వత పరిష్కారం దిశగా పనులు ప్రారంభమయ్యాయనీ ఈ పనుల ద్వారా సుమారు 30 కుటుంబాలకు ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య నుంచి ఉపశమనం లభించనుంది అని అన్నారు.ఇటీవల క్యాతన్‌పల్లి ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటనలో గాయపడిన యువ నాయకుడు జావిద్ ఖాన్‌ను పరామర్శించేందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి వచ్చిన సందర్భంగా, స్థానిక బస్తీ ప్రజలు తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జావిద్ ఖాన్ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి గారికి వివరించి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.సదరు ప్రాంతం సింగరేణి పరిధిలో ఉండటంతో మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకు వెళ్ళమన్నారు సింగరేణి జనరల్ మేనేజర్ రాధాకృష్ణ కి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు స్పందించిన సింగరేణి అధికారులు వెంటనే పనులను



ప్రారంభించారు.దాదాపు రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభిస్తుండటంతో 17వ వార్డుకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను వెంటనే గుర్తించి పరిష్కారానికి చొరవ చూపిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమలరెడ్డికి యువ నాయకుడు జావిద్ ఖాన్‌కు, తక్షణమే పనులు ప్రారంభించిన సింగరేణి అధికారులకు బస్తి వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు..

క్యాతనపల్లి జనని నాదంఆగస్టు 6: బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితమంతా త్యాగం చేసిన మహనీయుడు దివంగత ప్రొఫెసర్ జయశంకర్ అని ఆయనను కొనియాడారు.తన జీవితాంతం తెలంగాణ కోసం పోరాటం నిర్వహించాడని నూచించారు.ఆయన మరణం యావత్ తెలంగాణ రాష్ట్రానికి , సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కాకతీయ యూనివర్సిటీ కి వైస్ ఛాన్సర్ గా ఉంటూ విద్యార్థులకు ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు. అతని జీవితం అంతా తెలంగాణ రాష్ట్రం కోసం సమాజం కోసం త్యాగం చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో చిలగాని సుదర్శన్,మంకు రమేష్, బుర్ర ఆంజనేయులు, గాజుల వ్రతాప్,నాగుల



దుర్గయ్య,విద్యాసాగర్, మాయా తిరుపతి యాదవ్,నేరేడు శ్రీశైలం, నీరటి వెంకటేశం, రమాకాంత్, ఎటూరి సత్యనారాయణ,ఉడత చంద్రమౌళి,ఆవునూరి పోశం,చిప్పకుర్తి శశిధర్, నూతి ఆంజనేయులు, జక్కుల తిరుపతి,కత్తి నరసయ్య గౌడ్,బత్తుల సరిత, కేశవేణి సుజాత, తదితరులు,పాల్గొన్నారు.

సహారా బాధితులకు మా కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయి .

పెద్దపెల్లి 06: పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ జన నినాదం మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 6 న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సహారా బాధితులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొనీ సహారా బాధితులు ఉద్యోగుల ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ కష్టార్జిత సొమ్ము కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది డిపాజిటర్లు, ఏజెంట్లు, మద్దతుదారుల ఆవేదనను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను.ప్రజలు నమ్మకంతో పెట్టుబడి పెట్టిన సొమ్ము వారికి సకాలంలో తిరిగి అందడం వారి హక్కు. బాధితుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణించి, పెండింగ్‌లో ఉన్న డిపాజిట్లను వీలైనంత త్వరగా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలనీ అన్నారుపార్లమెంట్ సభ్యుడిగా బాధితుల గొంతుకను బలంగా వినిపిస్తూ, వారి న్యాయమైన హక్కుల కోసం నా వంతు పోరాటాన్ని కొనసాగిస్తాన నీ మీరెవరు అధైర్య పడవద్దని మా ప్రభుత్వం మీకు అండదండలు అందిస్తుందని సహారా బాధితులకు ధైర్యాన్ని అందించారు



ఆచార్య జయశంకర్ జయంతి, మారం జగదీశ్వర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన టీఎన్జీవో.

జననినాదం మంచిర్యాల,ప్రతినిధి, ఆగస్టు 6: తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి మరియు టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం టీఎన్జీవో మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో ఐడీఓసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఆయన మార్గదర్శకంలో జేఏసీ ఏర్పడి, ఉద్యోగులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం వల్లనే తెలంగాణ సిద్ధించిందని తెలిపారు. తెలంగాణలో జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా విద్య, వైద్యం, మౌలిక వసతుల రంగాల్లో మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.గురువారం టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ జన్మదినం కావడంతో మొక్కలు నాటి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మారం జగదీశ్వర్ ఉద్యోగుల హక్కుల కోసం చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని జిల్లా టీఎన్జీవో పక్షాన కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు



శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, అంజయ్య, తిరుపతి, రామ్ కుమార్, నరేందర్, సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, పద్మలత, స్పోర్ట్స్ సెక్రటరీ కుమార్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, లక్షెట్టిపేట్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవ వేడుకలు

పోడు రైతులపై అటవీ అధికారుల దాడులు ఆపాలి
ఆదివాసి గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి
తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(ఐద్వా) జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం.



వేమనపల్లి 06: మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ముందుగా సంఘం జండాను సంఘం మండల అధ్యక్షుడు మడే మదనయ్య ఆవిష్కరించారు ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భాగాల రాజన్న ఎర్మ పున్నం హాజరై మాట్లాడుతూ ఆదివాసి దినోత్సవ స్ఫూర్తిని గ్రామ గ్రామానికి చేరవేయడం కోసం ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఆగస్టు 6వ తేదీ నుండి ఆగస్టు 13వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందనీ ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల హక్కులను పూర్తిగా కాలరాస్తూ ఐదవ షెడ్యూల్ లో కలపడానికి అవకాశం ఉన్న గ్రామాలను కూడా గుర్తించకుండా ఆ గ్రామాలకు అన్యాయం చేస్తూ ఆదివాసులను నట్టేట ముంచేస్తున్నారని, అటవీ శాఖ అధికారులు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ పోడు వ్యవసాయం చేసుకునే ఆదివాసీలపై దౌర్జన్యాలు చేస్తూ వారిపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం, దసలీ వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఆదివాసి రైతులను వారు వేసుకున్న పట్టపురుగులను చంపేసి ఆర్థికంగా నష్టపరుస్తున్నారు చట్టం ప్రకారం ఆదివాసులకు అడవి పై ఆధారపడి జీవించే హక్కులు ఉన్నప్పటికీ దుర్మార్గంగా వ్యవహరిస్తూ అటవీశాఖ అధికారులు ఆదివాసులను ఒక దొంగల లాగా చేస్తూ అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. అటవీ అధికారుల ఆంక్షల మూలంగా ఆదివాసి గ్రామాలకు కనీస సదుపాయాలు రోడ్డు కూడా వేయనువ్వడం లేదన్నారు ఆదివాసి గ్రామాలకు రాడ్ సౌకర్యం లేకపోవడం తో వర్షాకాల సమయం లో అనారోగ్యంతో ఉన్నవారు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు సకాలం లో వైద్యం అందక ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ఆదివాసులాంటే ఈ ప్రభుత్వాలకు ఎందుకు పట్టడం లేదని అన్నారు. ఆదివాసీల పై దాడి చేసిన రేంజ్ అధికారిని ఆదివాసీల పోరాటం మూలంగా సస్పెండ్ చేయించిన ఘనత ఆదివాసులకు ఉందని గుర్తు చేశారు భవిష్యత్తులో ఆదివాసి పోడు రైతుల పైన దసలి రైతుల పైన అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తే ఆ రూపం లో మా పోరాటం ఉంటుందన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా ఆదివాసీల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు, ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాల సందర్భంగా చెన్నూరు పట్టణ కేంద్రంలో ఆగస్టు 8వ తేదీన ఘనంగా ర్యాలీ సభ నిర్వహించబడుతుంది ఆ సభకు ఆదివాసీలందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మర్మల మల్లేశ్వరి, కొమిరెల్లి మొండి, కొమురం సమ్మయ్య, మండల నాయకులు మదునయ్య, సిడం కిష్టయ్య, కిరణ్, పుల్లయ్య, పోచన్న, స్వరూప, శ్రీను, చంద్రశేఖర్, శంకర్, రమేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

సి.బెలగల్ పోలీస్ స్టేషన్‌నుఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ. విక్రాంత్ పాటిల్

మహిళలపై నేరాలపై తక్షణ స్పందన ఉండాలి ఎస్పీ
సైబర్ మోసాలు, బాల్యవివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి



సి.బెలగల్, 06: కర్నూలు జిల్లా సి.బెలగల్ పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పరిపాలనా వ్యవహారాలు, రికార్డులు, నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి, నిందితుల అరెస్టులు, దర్యాప్తు తీరును సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారీ ప్రధాన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను మర్యాదపూర్వకంగా స్వాగతించి, వారి ఫిర్యాదులను సత్వరమే నమోదు చేసి, సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితుల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా పనిచేయాలని ఆదేశించారు.మహిళలపై జరిగే నేరాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా వెంటనే స్పందించి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలు నిర్భయంగా జీవించే వాతావరణం కల్పించడం పోలీసు శాఖ బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చోటుచేసుకుంటున్న బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని బాల్యవివాహాలను అడ్డుకునేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడం అత్యంత అవసరమని ఎస్పీ అన్నారు. సైబర్ మోసాల బారిన పడిన బాధితులకు వెంటనే స్పందించి, వారు కోల్పోయిన సొమ్ము తిరిగి పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే సైబర్ హెల్ప్‌లైన్ 1930 గురించి ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలు కూడా నిర్వహించాలని చెప్పారు.అలాగే ప్రాపర్టీ కేసులను త్వరితగతిన ఛేదించి, దొంగిలించిన ఆస్తులను బాధితులకు తిరిగి అందించేలా రికవరీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేలా గ్రామాలు, పట్టణాల్లో విజిబుల్ పోలీసింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో పాటు కోడుమూరు సీఐ తబ్రేజ్, సి.బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం విడుదల చేసిన ఈ పత్రికా ప్రకటనలో ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం



వనపర్తి 06: వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు.తెలంగాణ సిద్ధాంతకర్త, మేధావి, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వనపర్తి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కదిరే రాములు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడిగా, తన జీవితమంతా తెలంగాణ కోసం అంకితం చేసిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.తెలంగాణకు జరిగిన అన్యాయాలను శాస్త్రీయ ఆధారాలతో దేశం ముందు వివరించి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని బలంగా వినిపించిన గొప్ప మేధావి జయశంకర్ అని కొనియాడారు.ఆయన చూపిన మార్గంలోనే తెలంగాణ ఉద్యమం ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రం సాకారమైందని గుర్తు చేశారు.నేటి యువత ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని, తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు శరవందా, చుక్కరాజు, క్రాంతి, బి కృష్ణ,బ్రహ్మంచారి, కోట్లరవి, విభూది నారాయణ, జంగిడి రాజు, పాలరవి, రఘు, చీర్ల జనార్ధన్, మైనార్టీ నాయకులు ఫష, వసీం, బషీర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బద్వేల్ లో తెలుగుదేశం జైత్రయాత్ర

బద్వేలు 06: బద్వేలు పట్టణం 12వ వార్డులో గురువారం "ఇంటింటికి కూటమి ప్రభుత్వం" కార్యక్రమం లో పాల్గొన్న మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేలు పట్టణం 12వ వార్డు (శివనగర్)లో "రెండేళ్ల పరిపాలనలో అభివృద్ధి ? సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా "ఇంటింటికి కూటమి ప్రభుత్వం" ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.×ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై కరపత్రాలను ప్రజలకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, అర్హులైన వారికి రూ.4,000 నుండి రూ.15,000 వరకు పెన్షన్లు అందిస్తున్నామని, ప్రతి నెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.×తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు విద్యుత్ రాయితీలు, సబ్సిడీల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు.×రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టి అమరావతిలో తిరిగి పరిశ్రమలను తీసుకువస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కరీంనగర్ లో చేనేత చైతన్య మహాసభ విజయవంతం



తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్‌కోహెడ 06: కోహెడ మండలం ధర్మసాగర్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్, సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మాలోతు రవీందర్,ఇతర ముఖ్య నేతలు,అధికారులు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. గౌరవెల్లి ప్రాజెక్ట్ కి సంబంధించి 250 కోట్లు కాలువల భూసేకరణ కి విడుదల చేయడం జరిగిందిరైతులు కాలువల భూసేకరణ కి సహకరించాలిగౌరవెల్లి ప్రాజెక్ట్ పై న్యాయ పరమైన చిక్కులు తొలగిపోయాయి. గౌరవెల్లి కుడి ఎడమ కాలువలకు సంబంధించి డిస్ట్రిబ్యూట్ కెనాల్ కి సంబంధించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తుందిగౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే బాధ్యత నాది..ఈ ప్రాంత రైతాంగానికి ఈ ప్రాజెక్ట్ సాగు నీటికి ఎంతగానో ఉపయోగపడుతుంది.కోహెడ తంగలపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు వేగంగా జరుగుతున్నాయిబోర్ వెల్ రీఛార్జి పాయింట్స్ పెంచుకోవడం,ఆయిల్ ఫామ్ సాగు పెంచుకునే గ్రామాలకు 5 లక్షల చొప్పున ప్రోత్సాహం అందిస్తా గ్రామ అభివృద్ధికి సహకరిస్తారు.కరీంనగర్ తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ కరీంనగర్ లో చేనేత చైతన్య మహాసభ విజయవంతం అయ్యిందని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత చైతన్య మహాసభను విజయవంతం చేసిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులకు, ఆహ్వాన కమిటీ సభ్యులకు, మహిళా కమిటీ సభ్యులకు, యువజన విభాగం సభ్యులకు, ప్రజాప్రతినిధులకు, చేనేత కార్మిక సంఘం నాయకులకు, పద్మశాలి కుల బంధువులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్.. మీ అందరి సహకారం, ఐక్యత, అంకితభావంతో ఈ మహాసభ చరిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ విజయం చేనేత సమాజంలో నూతన చైతన్యాన్ని నింపి, భవిష్యత్తు పోరాటాలకు మరింత ఉత్సాహాన్ని అందించింది. చేనేత కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం, అభివృద్ధి కోసం మీ అందరి ఆశీర్వాదం, సహకారం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. కలిసి నడిస్తేనే చేనేతకు ఉజ్వల భవిష్యత్తు నిర్మించగలమనే విశ్వాసంతో ముందుకు సాగుదాం.మరోసారి ప్రతి ఒక్కరికీ తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

వి.ఎస్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో, జి.ఎన్. ఎం నర్సింగ్ విద్యార్థికి ఆర్థిక సహాయం

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని. సప్తగిరి కాలనీలో నివాసముంటున్న సిరివేన అక్షయ జిఎన్ఎమ్ నర్సింగ్ విద్యార్థికి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థి చదువుతున్న 3 సంవత్సరాల కోర్స్ కు సంబంధించిన ఆర్థిక సహాయం అందించడానికి గోదావరిఖని మేదర్ బస్తి లో ని. చంద్రశేఖర్ కిరణ మర్చంట్ నిర్వాహకులు సిహెచ్ కిషోర్ తన తండ్రి సిహెచ్ చంద్రశేఖర్ జ్ఞాపకార్థం విద్యార్థి చదువుపించడానికి ముందుకు రావడం జరిగింది. ప్రతినెల 1000 రూపాయలు చొప్పున అమ్మాయికి ఇవ్వడం జరుగుతుంది. దీనిలో భాగంగా విద్యార్థికి 3నెల వేయి రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డా, సురభి శ్రీధర్ మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని. దీనిలో భాగంగానే గోదావరిఖని సప్తగిరి ప్రాంతానికి చెందిన విద్యార్థికి జిఎన్ఎమ్ చదువుకోవడానికి మూడు సంవత్సరాలకు అయ్యే ఖర్చును సిహెచ్ కిషోర్ తన తండ్రి జ్ఞాపకార్థం ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. దీనిలో భాగంగా వేయి రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. మూడు సంవత్సరాల పాటు ప్రతినెల 1000 రూపాయలు చొప్పున విద్యార్థి అకౌంట్లోకి వేయడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయి తల్లిదండ్రులు అమ్మాయి చిన్న వయసులోనే అనారోగ్యంతో చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటూ విద్యార్థి యొక్క అమ్మమ్మ కూలి పని చేసుకుంటూ చదువుపించడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయి చదువు కోసం తమ సంస్థను ఆర్థిక సాయం కోరగా సిహెచ్ కిషోర్ చంద్రశేఖర్ కిరణ మర్చంట్ నిర్వాహకులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం చేస్తున్న కిషోర్ కు తన కుటుంబ సభ్యులకు సంస్థ పక్షాన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ గడవేన సదానందం, విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

కేబినెట్ విస్తరణపై కర్ణాటక ఎఫెక్ట్

హైదరాబాద్, ఆగస్టు 6: పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు, ఆ తదుపరి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ కాంగ్రెస్ హైకమాండ్‌కు మాత్రమే కాకుండా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఒక కీలకమైన పాఠాన్ని నేర్పుతోంది. ముఖ్యమంత్రిగా డి.కె. శివకుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చేపట్టిన కేబినెట్ విస్తరణలో కొత్తవారికి, యంగ్ లీడర్లకు అవకాశం కల్పిస్తూ 19 మందిని మంత్రివర్గంలోకి తీసుకున్నప్పటికీ, బెర్త్‌లు దక్కని సీనియర్ ఎమ్మెల్యేలు రాజీనామా బాట పట్టడం కర్ణాటక కాంగ్రెస్‌లో తీవ్ర అలజడి సృష్టించింది. సీనియర్లు, మాజీ మంత్రులు బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కడమే కాక, ఎమ్మెల్యే పదవులకూ వీడ్కోలు పలికే వరకు పరిస్థితి దాటిపోవడంతో.. వారిని చల్లార్చేందుకు నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్ చైర్మన్ గిరీలతో సర్దుబాటు చేసేందుకు అధిష్ఠానం తీవ్ర కసరత్తు చేయాల్సి వస్తుంది. కర్ణాటక పరిణామాలను అత్యంత సమీపంగా పరిశీలించిన తర్వాత, తెలంగాణలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణ , రేవంత్ రెడ్డి ఉవని జి ఆశయాలకు అనుగుణంగా చేయాలనుకుంటున్న మార్పులపై అధిష్ఠానం ఆలోచనా విధానం పూర్తిగా మారింది. తెలంగాణలో ప్రస్తుతం కేబినెట్‌లో ఖాళీగా ఉన్న బెర్త్‌ల భర్తీతో పాటు, కొందరు మంత్రుల శాఖల మార్పు లేదా కుదింపుపై ప్రచారం జరుగుతున్న తరుణంలో.. కర్ణాటక తరహా అసమ్మతి సెగలు హైదరాబాద్‌లో రగులుకోకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యలు అవసరమని రేవంత్ రెడ్డి గ్రహించారని అనుకోవచ్చు. తెలంగాణ కాంగ్రెస్‌లోనూ సీనియర్లు, సీనియర్ రీజినల్ లీడర్లు కేబినెట్ బెర్త్‌ల కోసం తీవ్రస్థాయిలో పోటీపడుతున్నారు. రెడ్డి, బిసి, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ సామాజిక వర్గాల నుంచి అనేకమంది ఆశావహులు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ ముమ్మరం చేశారు. రేవంత్ రెడ్డి తన నిర్ణయాల్లో యువ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నప్పటికీ, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న సీనియర్లను పూర్తిగా పక్కనబెడితే కర్ణాటకలో మాదిరిగానే ఎమ్మెల్యేల తిరుగుబాటు లేదా సహాయ నిరాకరణ పెరిగే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వినిపిస్?తంది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి అండ్ టీమ్ సామాజిక సమతుల్యత + కాంపెన్సేషన్ ప్యాకేజీ వ్యూహాన్ని తెరపైకి తెస్తున్నారు. కేవలం కేబినెట్ బెర్త్‌లు ఇవ్వడమే కాకుండా, పదవులు రాని ముఖ్య నేతలకు ముందే స్పష్టత ఇచ్చి, వారికి పవర్ ఫుల్ నామినేటెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు, జిల్లా ఇన్‌ఛార్జ్ బాధ్యతలు, లేదా ప్రభుత్వ సలహాదారు పాత్రలను ఆఫర్ చేయడం ద్వారా ముందస్తుగానే అసంతృప్తికి చెక్ పెట్టాలని భావిస్తున్నారు. సర్దుబాటు ప్రక్రియ కేబినెట్ విస్తరణకు ముందే పూర్తయితే, ప్రమాణ స్వీకారం రోజున డ్రామాలు జరగకుండా నివారించవచ్చనేది కాంగ్రెస్ ప్లాన్. అంతేకాకుండా, సామాజిక సమీకరణల పరంగా ఉమ్మడి జిల్లాల ప్రాతినిధ్యాన్ని దెబ్బతీయకుండా జాగ్రత్త పడుతున్నారు. ఉదాహరణకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల మధ్య కాంబినేషన్ దెబ్బతింటే అది ప్రభుత్వ స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది.కర్ణాటకలో డి.కె. శివకుమార్ ఓపిక పడితే అవకాశాలు వస్తాయి అని సర్దిచెప్పాల్సి వచ్చిన పరిస్థితిని తెలంగాణలో రాకుండా చూడాలంటే.. విస్తరణ రోజునే ఎవరికి ఏ పదవి లభిస్తుందో స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించడం ఒక్కటే సరైన మార్గమని ఏఐసీసీ భావిస్తోంది. కర్ణాటక కేబినెట్ విస్తరణ గందరగోళం తెలంగాణ కాంగ్రెస్ పాలనకు ఒక ముందస్తు హెచ్చరిక లా పనిచేసింది. కేవలం కొత్తవారికి అవకాశాలు ఇవ్వడం మాత్రమే కాకుండా, పార్టీ పాతకాపులను గౌరవిస్తూ, రాజీనామాల వేడి తగ్గించే సమగ్ర ప్యాకేజీతోనే రేవంత్ రెడ్డి తన కేబినెట్ విస్తరణను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.

డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాలి
అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.

అరకులోయ 06: రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరిట 2025 సంవత్సరంలో నిర్వహించిన డీఎస్సీలో అక్రమాలు జరిగాయని విమర్శించారు. జరిగిన అవకాతవకలపై సిబిఐ దర్యాప్తు నిర్వహించాలని జరిగిన తప్పుని బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్న నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం నిరాహార దీక్షలో పాల్గొన్న అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగం కల్పించకుండా, స్పోర్ట్స్ కోట పేరిట అవకతవకలు జరిగాయని విమర్శించారు.బిగుర్తింపు లేని స్పోర్ట్స్ సర్టిఫికెట్ల ద్వారా దొంగ దారిన లక్షల రూపాయలకు ఉపాధ్యాయ పోస్టులు కూటమి ప్రభుత్వం అమ్ముకున్నారని ఆరోపణ చేశారు.బి అర్హత సాధించిన డీఎస్సీ అభ్యర్థులకు పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, అభ్యర్థులకు న్యాయం జరగనిచో మరింత ఉద్యమం చేయటానికి ముందుకు వెళ్తామని హెచ్చరించిన అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం యువజన విభాగల ప్రతినిధులు జేడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ హోదాలో ఉన్న పార్టీ శ్రేణులు, డీఎస్సీ అభ్యర్థులు, యువకులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460